


నాగావళి ఆనందానికి అంతులేదు. ఇం
మించు నాలుగేళ్ళ తరువాత సరోజ
కలుసుకోబోతోంది.

సరోజ తన చిన్ననాటి స్నేహి
రాలు. ఇప్పుడెలా వుందో? ఆనాడు త
నిస్సహాయ స్థితిలో వున్నప్పుడు
నెంతగా ఆదుకుంది? ఎవరైనా ఎ
చేసారు అన్నది ప్రధానం కాదు. ఎలాంటి హృదయంతో చేసారన్నది ప్రధానం.... అప్పట్లో తనకు వుద్యోగం లేదు. బి. ఏ. డిగ్రీ పొంది దానితో ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఒక్కటీ ఫలించలేదు. చిన్నప్పటినుండీ తను దురదృష్టవంతురాలే! పుడుతూనే తల్లిని కోల్పోయింది. తండ్రి పదేళ్ళవరకు చక్కగానే పెంచాడు. ఆ తరువాత ఆయన పోయాడు. బాబాయి పంచన చేరటంతప్ప తనకు గత్యంతరం లేకపోయింది. ఆనాటి నుండీ బాబాయి, పిన్ని తనను పెట్టిన ఆరళ్ళు ఇన్నీ అన్నీ కావు. న్యాయానికి వాళ్ళను అనవలసిన పని కూడా లేదేమో! ఈ కరువు రోజుల్లో

" తి రంగంలోనూ హైక్లాస్, మిడిల్ క్లాస్, క్లాస్‌లో అని ఉంటాయి. ఏ రంగంలోనైనా హైక్లాస్ దొంగని పట్టగలిగే పోలీసు లేడు! హైక్లాస్‌ ఏది చేసినా గౌరవంగానే వుంటుంది...చివరకు వ్యభిచారం కూడా...

## సి. ఆనందారామం

ఒక మనిషికి మరో మనిషి ఆవయితే భరించటం కొంచెం కష్టమే మరి! ఆ రోజుల్లో తనకు వూపిరి పోసింది సరోజ స్నేహమే! సరోజ మాత్రం మహా భాగ్యవంతురాలా అంటే అదేమీ కాదు. వాళ్ళదీ మధ్యతరగతి కుటుంబమే! అయినా వాళ్ళ అమ్మను బ్రతిమాలి, బ్రతిమాలి తనకు కూడా ఫలహారాలు పెట్టేది, సాయంత్రమయి నంతవరకూ భోజనం వాళ్ళింట్లో గడిచి పోయేలా చూసేది. ఏదో వంక పెట్టి తన చీరల్లో కొన్ని ఇచ్చేసేది. ఏనాటి కయినా సరోజ రుణం తీర్చుకోగలనా అనుకుంటేది ఆ రోజుల్లో. అలా అతి కష్టం మీద బి.ఏ. పాసయింది. ఆ రోజుల్లోనే సరోజకు పెళ్ళయింది. కన్నీళ్ళతో యిద్దరు విడిపోయారు. బి. ఏ. పాసవగానే తన కష్టాలన్నీ గట్టెక్కుతాయని కన్న కలలన్నీ కల్లలయిపోయాయి. ఎంతో ప్రయత్నించింది ఉద్యోగం కోసం! ఇంట్లో పిన్ని సతాయింపు లెక్కువయిపోయాయి. కంచంలో అన్నం పెట్టి తిట్టే ఆ తిట్లు....ఆ తిండి ఎలా తినగలిగిందో ఎలా బ్రతకగలిగిందో....అంతలో కంచే చేను మేసినట్లు....బాబాయే....

చివ్వున నీళ్ళు చిమ్మాయి నాగావళి కళ్ళలో....కళ్ళు తుడుచుకుని కసిగా నవ్వుకుంది.

పోనీలే! అంతా మంచికే జరిగిందేమో ఇప్పుడు తనకేం తక్కువయిందని. దర్జాగా బ్రతుకుతోంది. ఆనాడు ఏ గుమాస్తా వుద్యోగమో దొరికి వుంటే ఏ గుమాస్తాకో బ్రతుకు అంకితమయ్యేదేమో! జరిగిన విషయాలు తలుచుకుని బాధపడేకంటే జరిగిన దానిలో మంచిని ఎంచుకోవటం మేలు కదూ! అవును! తను అదృష్టవంతురాలే! విలాసంగా నవ్వుకొంది నాగావళి.

సరోజ కోసం ఎర్ర పట్టుచీర కొంది. దాని మీదికి కెంపుల దుద్దులూ ఎర్రరాళ్ళ నెక్లెసూ కూడా తీసుకుంది. సరోజకు ఇద్దరు పిల్లలు వున్నారని విందిట. వాళ్ళకు కూడా బట్టలు కొంది. ఇంకా స్వీట్స్, పళ్ళూ అన్నీ కొని కారులో సరోజ ఎడ్రస్ వెతుక్కుంటూ బయలుదేరింది.

తలుపు తీసిన వ్యక్తిని "సరోజగారున్నారా?" అని అడిగింది.

ఆ వ్యక్తి నాగావళిని ఎగాదిగా చూస్తూ "నువ్వు నాగావళివి కదూ!" అంది.

ఆ కంఠం విని నాగావళికి మతిపోయినట్లే అయింది.

"సరోజా!" అంటూ కౌగలించుకుంది. ఆవేదనతో నాగావళి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"ఏమిటిది? ఎందుకిలా అయిపోయావ్? నా మనసులో ఎప్పుడూ ప్రతిధ్వనించే ఆ కంఠం ఒక్కటి అలాగే ఉండబట్టి గుర్తుపట్టగలిగాను. బొత్తిగా రూపు మారిపోయావు-ఆరోగ్యం బాగుందా?...."

నాగావళి పొందుతోన్న ఉద్వేగంలో సగం కూడా సరోజకు కలగలేదు. తనను చుట్టిన నాగావళి చేతులను ఒకరకమైన బిగువతో విడిపించుకొంది.

"ఎందుకొచ్చావ్?"

ఇంకా కన్నీళ్ళు కారుస్తోన్న నాగావళి కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి. కొయ్య బొమ్మలా సరోజను చూస్తూ నిలబడిపోయింది. ఆ మాపులు కాని, మాటలో వున్న దైన్యం కాని సరోజను కొంచెం కూడా కదిలించలేకపోయాయి.

"ఎందుకొచ్చావ్?" మళ్ళీ అంది. కూర్చోమనైనా అనకుండా.... నాగావళికి అర్థమయిపోయింది. నీరసంతో తనే ఒక కుర్చీలో కూలబడింది.

"సరూ! నువ్వూ నన్ను నలుగురిలాగే అనుకుంటున్నావా?"

"నేను నలుగురిలో బ్రతుకుతున్నదాన్ని నలుగురితో వేలెత్తి చూపించుకోకుండా బ్రతకాలనుకుంటున్నదాన్ని...."

నాగావళి ఆడనాగులాగే బుసలుకొడుతూ లేచింది.

సరోజ ముఖం చూస్తూ తీక్షణంగా ఏదో అనబోయి గత స్మృతులు కనుల ముందు కదలాడగా కరిగిపోయి "సరూ! ఏం జరిగిందో తెలుసుకోవాలని లేదా నీకు?" అంది.

"ఏదో జరుగుతుంది. ఎలాగో అవుతుంది. అవన్నీ తెలుసుకొని మాత్రం నేనేం చేయగలను? సామాన్య సంసారిని...."

ఇంక మాట్లాడ దలచుకోలేదు నాగావళి....

తను తెచ్చిన చీర, నగలు—పిల్లలకి బట్టలు అవన్నీ పైన పెట్టింది.

"ఇంక వెళుతున్నాను—" అంటూ లేచింది.

"అవి కూడా తీసికెళ్ళు...."

"ఏం? నా చేత్తో ముట్టుకుంటే వీటికి కూడా పాపం అంటుకుంటుందా?"

"అది కాదు. నిన్ను ఆదరించగలిగే సాహసం నాకు లేనప్పుడు ఈ బహుమతులు తీసుకునే అర్హత కూడా లేదు."

నాగావళి మౌనంగా తను తెచ్చిన సామానులన్నీ తనే తీసుకుని కారులో కూర్చుంది. కారు ముందుకు కదలగానే ఒక్కసారి వెనక్కు తిరిగింది. అంతవరకూ గుమ్మంలో నిలబడ్డ సరోజ లోపలకు తప్పుకుంది. తలుపులు మూసుకున్నాయి.

నాగావళి మనసు మనుష్యులందరిమీద

కసితో భగ్గుమంది.

ఆనాడు పిన్ని ఆప్యాయంగా తలం నప్పుడు, కొత్తచీర కట్టుకోమన్నప్పుడు కంచే చేను మెయ్యబోతున్నదని ఊహిం లేకపోయింది. బాబాయి బాస్ గదిలో తనను పంపిస్తున్నప్పుడు సంగతి మయిపోయింది. ఒక్క సంగతి కా చాలా సంగతులు అర్థమయిపోయాం. బాబాయి స్వార్థానికి తనను బలిపశువు వాడుకోబోతున్నాడు. తప్పించుకునేంద ఏవిధమయిన మార్గమూ లేదు. తప్పిం కుని చెయ్యగలిగినదీ లేదు.

చిరునవ్వుతో సమీపించిన తనను చూ అతడు ఆశ్చర్యపోయాడు. అతడి గుర్తులేదు. అయినా పేగ్లతో, వ్యక్తి తనకు నిమిత్తమేమిటీ?

"నువ్వు బెదిరిపోతావనీ, గోలచేస్తా చెప్పాడు మీ బాబాయి...." అన్నా వెకిలి నవ్వుతో....అందుకు తను సి ద్ధంగా వున్నట్లు....

"అవును! ఈ గదిలో అడుగు పెట్టే వరకూ బెదిరిపోతూనే వున్నాను— తప్పించుకోవాలా అని శతవిధాల ప్రయ త్నిస్తున్నాను. కానీ....మిమ్మల్ని చూ క ఇప్పుడు....తప్పించుకోవాలని లేదు! ఇదీ అదృష్టమేనని అనిపిస్తోంది...." ంద మంది బడి పంతుళ్ళకంటే బ్రతుకే పాఠాలు నేర్పిస్తుంది.

పొంగిపోయాడా సరసుడు. తాను మరోసారి అద్దంలో చూసుకు డు సగర్వంగా నవ్వుకున్నాడు.

"మీరు మా బాబాయి కెంత స్తాన న్నారు?"

చిరునవ్వుతోనే గోముగా అడిగి ి.

"వెయ్యి రూపాయలు ఇస్తానన ను" దర్జాగా అన్నాడు ఆ సరసుడు.

"అబ్బా! ఎందుకండీ అంత ఇ ం? ఆపలేమీ ఇవ్వద్దు...."

"ఎలా? ఇస్తానన్నానే!"

"ఇంకా నయం! ముందుగానే ్చరు కాదు. నా మాట వినండి. ఏమీ ఇవ్వ కండి...."

నాగావళి అతని మెడ చుట్టూ చేతులు పెనవేసి గిలిగింతలు పెడుతూ ముద్దు పెట్టు కుంది. నిలువెల్లా పులకించి పోయాడా పురుష పుంగవుడు.

విధి తన జీవిత విధానాన్ని ఇలా నిర్ణయిస్తే....కానియ్యి.... యిందులోనే తను రాణించాలి!

"నన్ను మీతో తీసుకుపొండి...."

గారాబంగా అంది నాగావళి!

అంతులేని ప్రేమ ప్రవాహంలో మునక కలు వేస్తోన్న ఆ మహానుభావుడు ఉలిక్కి పడ్డాడు. లోలోపల విరగబడి నవ్వుకుంది నాగావళి.

"నేను మీతో ఉండనులెండి. నన్ను వేరే ఎక్కడైనా దించండి. నా బ్రతుకు నేను చూసుకోగలను. ఇక్కడి నుంచి తప్పించండి."

"మరి మీ బాబాయి...."

"భలేవారండీ! మా బాబాయి ఏం చెయ్యగలడు మిమ్మల్ని?"

"ఆల్‌రైట్...."

అలా నాగావళి జీవిత మార్గం నాగా వళి ఎన్నడూ అనుకోని విచిత్రమైన మలుపు తిరిగింది.

ప్రతి రంగంలోనూ హైక్లాసు, మిడిల్ క్లాస్, లో క్లాస్ అనిఉంటాయి.ఏ రంగంలో నయినా హైక్లాసు వాళ్ళనెవరూ ఏమీ చెయ్యలేరు. హైక్లాస్ దొంగల్ని పట్టగలిగే పోలీస్ లేడు!

హైక్లాస్‌లో ఏం చేసినా అందంగానే ఉం టుంది. చివరకు వ్యభిచారంకూడా. నాగావళి సంవత్సరాని కొకరికి భార్యగా ఉంటుంది. ఆ సోకాల్డ్ భర్తగారి దగ్గరమెలేసి నెలకు రెండువేలు తక్కువ కాకుండా వసూలు చేస్తుంది. ఎప్పటికప్పుడే ఆవిడ మహా పతివ్రత. ఆవిడ భర్తల్లో ఎవరి నడిగినా ఆ విషయం ఒప్పుకుంటారు. ఇప్పుడు నాగా వళి బోలెడు డబ్బు కూడబెట్టింది. సం ఘంలో పరువు ప్రతిష్ఠలకు కూడా తక్కువ లేదు. ఆ మధ్య ఏదో సాహిత్య సమా వేశానికి అధ్యక్షత కూడా వహించింది. రెండు మహిళా సంఘాలకు సెక్రటరీ- మూడు అనాధ శరణాలయాలకు ఎడ్వై జరు....అయిదు సాహితీ సంఘాలకు అధ్యక్షురాలు.

నాగావళిజీవితం అలానవనవోన్మేషంగా మూడు పువ్వులూ ఆరు కాయలుగా సాగి పోతోంది....పిల్లలుపుడితే అందం చెడ పోతుందని ఆవిడ పిల్లలి కనలేదు. అయితే పిల్లలులేని కొరత ఆవిడకు లేదు. ఒక పిల్లాణ్ని పెంచుకుంటుంది. వాడికీ ఆవిడంటే పంచప్రాణాలూ! ఈ రోజుల్లో చిన్న పిల్లలకు కూడా డబ్బు విలువ తెలుసు....

ఆ రోజు మహిళామండలి సభ్యురాలు మిసెస్ శోభాదేవి చెప్పిన కధ చాలాఆసక్తి కలిగించింది నాగావళికి....

"పాపం. ఆవిడ ఎవరో పెద్దింటి మనిషిలాగానే ఉంది. పెళ్ళయింది ముగ్గురో నలుగురో పిల్లలు కూడాను....ఆ మొగుడి కేం రోగమో....ఇప్పుడు మరోదాన్ని తెచ్చుకున్నాడు. బాధపడింది. దెబ్బలాడింది ఏమీ ప్రయోజనం లేకపోగా చచ్చినట్లు నోరు మూసుకు పడిఉంది, బయటపడలేక! అక్కడితో ఆగలేదు ఈ కథ-ఆ మహా ఇల్లాలికి అసలైన ఇల్లాలి స్థానం ఆక్ర మించాలని ఆశకలిగింది. అంచేత పాపం, ఈవిణ్ణి వెళ్ళగొట్టాలని ప్రయత్నించింది. ఈవిడ భారతనారీ శిరోమణి కదండీ!.... అందుకని ఆ భర్తగారి పాద పద్మాలు వదలనని మొండికేసి కూర్చుంది! అప్పుడా పతిదేవులు ఈవిడ పాతివ్రత్యాన్ని మరింత పరీక్షించాలని ఉభయ సంధ్యల్లోనూ మరిచి పోకుండా చావ తన్నటం మొదలుపెట్టాడు. అప్పటికీ ఈవిడ చలించలేదు. ఆ అఖండ మైన పాతివ్రత్యగరిమకు ముగ్ధుడైన పతి దేవుడు ఆవిడకు 'కులట' బిరుదునిచ్చి.... ఆ బిరుదుకు తగిన ఘన సన్మానాలతో పుట్టింటికి సాగనంపాడు....

"మనుష్యులకి....ముఖ్యంగా మన తెలుగు వాళ్ళకి స్కాండల్స్ అంటే ఉన్నంత ముచ్చట ఇంతా అంతా కాదు.

మరోళ్ళ గురించి నలుసును కాడ( చేసి – చెప్పుకుంటే మన గొప్పతనం నకే మరికాస్త గొప్పగా కనిపిస్తుంది సరి! అంచేత ఆవిడ ఏటు కదిలినా పది ళ్ళు వింతగా చూసేవి. ఇరవై నాలుకలు క్కి- రింతగా బయటకు సాగేవి....తల్లీ, డ్రీ ఆదరించినా, వదినలకు మరదళ్ళకూ తమ ఆడబిడ్డమీద ఆధిపత్యం సంపాదించ నికీ సతాయించడానికీ ఇదొక మంచి అ ధం దొరికింది.''

"చివరకు ఆవిడ పుట్టింట్లోనూ ండ లేకపోయింది....బి. ఏ చదువుతు తగా పెళ్ళవటంవల్ల చదువు మానేసింద : ఆ డిగ్రీ కూడా రాలేదు. నాకేదో రప్ప బంధువులెండి! ఏదైనా ఉద్యోగం చూ ంచ మని వచ్చింది....''

కధంతా విని నిట్టూర్చింది నాగా ....

"సరే! తీసుకురండి! చూద్దాం!'' ంది.

తనకు సాధ్యమయినంతవరకు సరో కళ్ళకు ఉపకారం చెయ్యటానికి నా వళికి ఎలాంటి అభ్యంతరమూ లేదు.

ఆ మరునాడు శోభాదేవితో కూడా త దగ్గి రకు వచ్చిన వ్యక్తిని చూసి నిర్ఘాంతపో యింది నాగావళి....

"సరో....'' అని ఆగిపోయి — సరోజ ముఖంలోనూ రంగులు మారి పోయాయి. గిర్రున వెనక్కు తిరిగి ....

"వెళ్ళిపోతున్నా రేం? ఉ ్యోగం అక్కర్లేదా?''

శాంతంగా అడిగింది నాగావళి. రోజ ఆగి నాగావళి వైపు తిరిగింది.

నాగావళి కంఠం ఎంత శా ంగా ఉందో కళ్ళలో అంత హేళన ఉ ....

సరోజ ధైర్యంగా సమా నం చెప్పింది....

"అవును! కావాలి!''

"మేం ఇచ్చిన ఉద్యోగం చే రా?''

"ఉద్యోగం ఎవరు ఇచ్చినదయితేనేం? సవ్యమయినదయితే చాలు!''

"ఓహ్! ఇంతవరకూ మీరు అంతా సవ్యంగానే బ్రతికారన్నమాట!''

"జీవితం మన చేతుల్లో లేదు. సాధ్య మయినంతవరకూ ఒక మార్గంలో నిల బడాలని ప్రయత్నించాను!''

"సరోజా! నన్ను గుర్తుపట్టావా!''

"ఎప్పుడు మరిచిపోయాననీ!''

"ఓహ్! ఇప్పుడు ప్రేమలన్నీ పొంగు తున్నాయి కాబోలు!''

"నిన్ను నమ్మించాలని నేను ప్రయ త్నించలేను!''

"ప్రయత్నాలెందుకు? ఆ రోజు గుమ్మంలోనుంచి వెళ్ళగొట్టడం చాలదా''

"ఆ రోజు కాదు! ఈరోజైనా ఆ గుమ్మంలోకి నువ్వొస్తే అంతే చేస్తాను!''

"ఎందుకో!''

"ఈ ప్రశ్నకు ఒకప్పుడయితే సమా ధానం చెప్పలేక పోయేదాన్ని కానీ ఇప్పుడు నా బ్రతుకు బజారున పడింది గనుక అభి మానమనేది నాకేమీ మిగలలేదు గనుక చెప్తున్నాను. ఆనాడు నువ్వు అడుగుపెట్టిన ఇంట్లో నాకెలాంటి స్వాతంత్ర్యమూ లేదు. చివరకు ఒక స్నేహితురాలికి ఆతిథ్యమిచ్చే స్వాతంత్ర్యం కూడా లేదు. నిన్నుగురించి వివరంగా ఆయనకు చెప్పుకోవాలి! ఆ అవ హేళనలన్నీ భరించాలి! అది నావల్లకాలేదు.

కానీ, చివరకు నేనిచ్చిన బహుమానాలు కూడా తిరస్కరించి....''

"ఆనాడే చెప్పాను....నిన్ను ఆదరించ లేక పోయాక ఆ బహుమతులు తీసుకో లేనని....నేనూ మనిషినే! వస్తాను!''

వెళ్ళబోయింది సరోజ....

నాగావళి ఇంక నిగ్రహించుకోలేక పోయింది....

కన్నీళ్ళతోనే రోషంగా "వెళుతున్నావా? ఇంకా నన్ను శిక్షించాలనే అనుకుంటు న్నావా?'' అంది.

సరోజకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి....

"ఆ రోజు నిన్ను గుమ్మంలోంచే వెళ్ళగొట్టినందుకు నాకు నేను విధించు కుంటున్న శిక్ష. నిజం చెప్తున్నాను అ నాడు నీ మీద నాకు తేలిక భావంలేదు— ఈనాడు అసలు లేదు. జీవితంలో నేను సాధించినదేమిటి? పొందినదేమిటి?ఏనాడూ చల్లని మాటకు నోచుకోలేదు. అను రాగము ఆప్యాయత ఎలా ఉంటాయో కథల్లో చదవటమే తప్ప అనుభవంలోకి రాలేదు. ఇక పరువు ప్రతిష్టలు....''

సరోజ ఆగి పకపక నవ్వి అంది—

"ఈనాడు సంఘంలో నీకున్న పరు వులో సగం కూడా నాకు లేదు!....''

నాగావళి సిగ్గుతో తల దించుకుంది....

అంతలో తలెత్తి "ఇంతకూ ఏం చేద్దామని?....'' అంది.

"ఉద్యోగం....''

"చాల్లే! వాడిని అలా వదిలేస్తావా? నీ పాతివ్రత్యం నువ్వూ....''

"పాతివ్రత్యం కాదు! నిస్సహాయత్వం! ఏం చేయగలను నేను?''

సరోజ కళ్ళలో ఎరుపు నాగావళి కళ్ళ లోని ఎరుపును మించిపోయింది.

"అయితే చూసుకో! వాడిని కోర్టు కెక్కిస్తాను మూడు చెరువుల నీళ్ళు తాగి స్తాను. నీ అడుగులకు మడుగులొత్తిస్తాను. కానీ....అంతవరకునువ్వెక్కడుంటావు?''

"నీ దగ్గిరే ఉంటాను. ఇంతవరకూ నామీద ప్రచారంలో ఉన్న స్కాండల్స్ మాసిపోవాలంటే నీ పరువు నేను కాస్త పంచుకోవాలి!''

అల్లరిగా నవ్వింది సరోజ....

"ఆహా! ఏం విలువలు!'' విషాదంగా గొణుక్కుంది నాగావళి....